**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది.04.10.2018.**

## <u>పోరంబోకు స్థలము వివాదం కేసులో ఐదుగురు నిందితులకు జరిమానా</u>

విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్‌లోని కంకిపాడు పోలీస్‌స్టేషన్‌లో **నమోదైన క్రైం నెం.163/2011 సెక్షన్ 324 రెడ్ విత్ 34 ఐ.పి.సి** కేసులో నిందితులైన కంకిపాడు మండలం మారెడుమాకకు చెందిన 1) రాజులపాటి గురునాధం(54), 2) రాజులపాటి సాంమ్రాజ్యం(47), 3) రాజులపాటి శివ మోహన్(30), 4) రాజులపాటి సురేంద్ర కుమార్(26), 5) రాజులపాటి ఏడు కొండలు(52)లపై నేరం రుజువైనందున ది.03.10.2018న 6వ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టు నిందితులకు ఒక్కొక్కరికి రూ.2,000 జరిమానా విధిస్తూ తీర్పునివ్వడం జరిగింది.

ఈ కేసుకు సంబంధించి ఫిర్యాది దారురాలైన కంకిపాడు మండలం, మారేడుమాకకు చెందిన డొక్కు బుజ్జి(52) తాను నివాసం ఉంటున్న ఇంటి ముందు పై నిందితులు పెంటపోగును వేయుచుండగా దాని గురించి అడుగగా పై వారందరు ఆమెపై గొడవ పడి ఇది పోరంబోకు స్థలము ఇక్కడే పెంటపోగు వేస్తామని గొడవపడి వెళ్ళడం జరిగింది. ది.24.6.2011వ తేది మధ్యహ్నం 2.30 గంటల సమయంలో డొక్కు బుజ్జి కుమారుడు డొక్కు విష్ణువర్ధన్ స్నానం చేస్తుండగా స్నానం చేస్తున్న నీళ్ళు ప్రక్క ఇల్లు అయిన పై ముద్దాయిలు నివసించు ఇంటిలో పడినాయని పాత గొడవను మనుసులో పెట్టుకుని డొక్కు బుజ్జి మరియు తన కుమారుడు విష్ణువర్ధన్‌లను పై ఐదుగురు నిందితులు వారిపై కర్రలతో దాడిచేసి కొట్టడం జరిగింది.

ఈ క్రమంలో ఫిర్యాది దారురాలైన డొక్కు బుజ్జి(52) ఇచ్చిన ఫిర్యాదు మేరకు కంకిపాడు పోలీస్‌స్టేషన్ ఎస్.ఐ శ్రీ కనకారావు గారు కేసు నమోదు చేయడం జరిగింది. దర్యాప్తులో భాగంగా కర్రతో దాడిచేసిన కంకిపాడు మండలం మారెడుమాకకు చెందిన 1) రాజులపాటి గురునాధం(54), 2) రాజులపాటి సాంమ్రాజ్యం(47), 3) రాజులపాటి శివ మోహన్(30), 4) రాజులపాటి సురేంద్ర కుమార్(26), 5) రాజులపాటి ఏడు కొండలు(52)లను ది.29.06.2011న అరెస్ట్ చేయడం జరిగింది.

ఈ కేసుకు సంబంధించి ప్రాసిక్యూషన్ తరపున ఏపిపి శ్రీ శ్రీకృష్ణ గారు వాదనలు వినిపించగా, కంకిపాడు మండలంమారెడు మాకకు చెందిన 1) రాజులపాటి గురునాధం(54), 2) రాజులపాటి సాంమ్రాజ్యం(47), 3) రాజులపాటి శివ మోహన్(30), 4) రాజులపాటి సురేంద్ర కుమార్(26), 5) రాజులపాటి ఏడు కొండలు(52)పై నేరం రుజువు కావడంతో 6వ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ శ్రీమతి బి.పద్మ గారు, ది.04.10.18న నిందితులకు ఒక్కొక్కరికి రూ.2,000 జరిమానా విధిస్తూ తీర్పునివ్వడం జరిగింది.

---xx---